# 10 జనవరి 2017 న కాందహార్, అఫ్ఘానిస్తాన్ తీవ్రవాద దాడిలో అనేక UAE నాగరికుల మృతి మరియు గాయపడిన UAE రాయబారి విషయము పై భారత్ ప్రకటన

జనవరి 12, 2017

10 జనవరి న ఆఫ్ఘన్ ఉన్నతాధికారులు మరియు UAE దౌత్య అధికారుల మధ్య ఒక అతిధిగృహంలో జరుగుతున్న సమావేశములో పేలిన బాంబ్ ఫలితంగా అనేక UAE నాగరికులు మృతి చెందిన మరియు అఫ్ఘానిస్తాన్ కు UAE రాయబారి కు పలు గాయాలు అయిన వార్త విని మేము తీవ్రంగా బాధపడ్డాము.

ఈ భయానక తీవ్రవాద దాడి ని మరింత తీవ్రంగా ఖండించవలసిన అవసరం ఎందుకంటే UAE రాయబారి ఆ సమయములో కాందహార్ లో, ఒక మానవతా లక్ష్యం తో కూడిన కార్యమైన అనాధ పిల్లల కొరకు నిర్మించబడుతున్న ఖలీఫా బిన్  జయేద్ అల్ నఃయన్ కేంద్రానికి పునాది రాయి వుంచటానికి వున్నారు.

తమ కుటుంబ సభ్యులను కోల్పోయిన కుటుంబాలకు మేము మా నిజాయితీ తో కూడిన హృదయపూర్వక సంతాపమును తెలియచేస్తున్నాము మరియు దాడిలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాము.

ఈ పిరికి దాడులు మన ప్రాంతాన్ని కేంద్రముగా చేసుకొని కొనసాగుతున్న హేయమైన అంతర్జాతీయ తీవ్రవాదం మరియు సంకుచిత రాజనైతిక లక్ష్యాలను సాధించుకోవటానికి తీవ్రవాదాన్ని రాష్ట్ర విధానం లో ఒక అంగంగా ఎంచి నర్మగర్భంగా దాని గురించి పాటుపడటం, శాంతిని ప్రేమించే ఈ ప్రాంతములోని ప్రజలకు కలిగిస్తున్న బాధను మరొకసారి కరకుగా మన దృష్టి ముందుకు తీసుకువస్తుంది.

విశ్వములోని అన్నీ సమాజాలకు ముప్పుగా వున్న ఈ బెడదకు వ్యతిరేకంగా జరిగే ఈ అందరికీ చెందిన పోరాటములో మేము UAE మరియు అఫ్ఘానిస్తాన్ ప్రభుత్వాలకు మరియు వారి ప్రజలకు తోడుగా నిలబడతాము.

తీవ్రవాదం యొక్క అన్నీ రూపాలను మరియు అవతారాలను సమూలంగా నిర్మూలించటానికి UAE మరియు అఫ్ఘానిస్తాన్ తో దగ్గరిగా కలిసి క్రియాశీలంగా పనిచేయటానికి భారత్ కట్టుబడివుంది.

న్యూ ఢిల్లీ
జనవరి 12, 2017